


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

మంగళవారం 15, అక్టోబరు 2024










# మద్యం షాపుల టెండర్ల ఓపెన్ లాటరీ ప్రక్రియ ప్రశాంతం



**జిల్లాలో ప్రభుత్వ నూతన మద్యం పాలసీ మద్యం షాపుల టెండర్ల ఓపెన్ లాటరీ ప్రక్రియ ప్రశాంతంగా అత్యంత పారదర్శకంగా పూర్తి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

తిరుపతిటౌన్,అక్టోబర్14,మనం ప్రతినిధి: జిల్లాలో ప్రభుత్వ నూతన మద్యం పాలసీ మద్యం షాపుల టెండర్లకు సంబంధించిన ఓపెన్ లాటరీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నుండి తిరుచానూరు శిల్పారామం ఫంక్షన్ హాల్ నందు మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ గారు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సంబంధిత ఎక్సైజ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. మొత్తం 227 షాపులకు 3920 దరఖాస్తులు అందడం జరిగిందని వాటికి సంబంధించిన లాటరీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, దరఖాస్తుదారుల సమక్షంలో నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. సదరు ప్రక్రియ 227 మద్యం షాపులకు మధ్యాహ్నం వరకు పూర్తి అయిందని తెలిపారు. లాటరీ డిపోలో విజేతలుగా మద్యం షాపు దక్కించుకున్న వారు అక్టోబర్ 16 నుండి మద్యం షాపులను ప్రారంభించాల్సి ఉంటుందని, రేపు మద్యం డిపో నుండి స్టాక్ ను తీసుకెళ్లాల్సి ఉంటుందని సంబంధిత ఫీజును ఆరు విడతలుగా చెల్లించవచ్చని తెలిపారు. మొదటి విడత ఇన్స్టాల్మెంట్ ఈరోజు లేదా రేపు సాయంత్రం లోపు కట్టాల్సి ఉంటుందని తెలిపారు. లాటరీ ప్రక్రియ జరుగుతున్న ఫంక్షన్ హాల్ నందు లక్కీ విజేతగా మద్యం షాప్ దక్కించుకున్న వారు చలాన క్యాష్ డిపాజిట్ చేయుట కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు కౌంటర్లు ఏర్పాటు చేశారని పలువురు సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జెసి వారి సహకారంతో అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల లాటరీ ప్రక్రియను చక్కగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మద్యం షాపుల టెండర్ల ద్వారా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖకు సుమారు 78.40 కోట్లు రూపాయల రెవెన్యూ సమకూరిందని తెలిపారు. మద్యం దుకాణాలు ఈనెల 16 నుండి ప్రారంభించాలని, ఉదయం 10 గం.ల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మద్యం దుకాణాల లైసెన్స్ 2024 నుండి 30సెప్టెంబర్ 2026 వరకు చెల్లుబాటు ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వాసుదేవ చౌదరి, ఊహ శ్రీ, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులందరూ మరింత అప్రమత్తంగా ఉండాలి

**మురుగునీటి కాలువలపై అక్రమ నిర్మాణాలు తొలగింపుకు చర్యలు చేపట్టండి.**

**రోడ్లపైకి వర్షపునీరు రాకూడదు.**

**కమిషనర్ ఎన్.మౌర్య**




బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య అధికారులు ఆదేశించారు.

సోమవారం తెల్లవారుజాము నుంచి వర్షాలు పడుతుండడంతో నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రధాన మురుగునీటి కాలువలు, ముఖ్యంగా పేరూరు చెరువు నుండి నీరు వచ్చే ప్రాంతాలను, నగరంలో కపిలతీర్థం, మాల్వాడి గుండం నుండి నీరు వెళ్లే ప్రాంతాలను, లోతట్టు ప్రాంతాలైన కోరమేనుగుంట, గొల్లవానిగుంట, జీవకోన ప్రాంతాలను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా సజావుగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. పేరూరు, కపిలతీర్థం, మాల్వాడి గుండం నుండి నీరు నగరంలోని ఎక్కువ రావడంతో నీరు నిలిచిపోతున్నాయని గతంలో జరిగిన సంఘటనలను అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మురుగుకాలువల్లో వర్షపునీరు నిలవకుండా, రోడ్లపైకి నీరు రాకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. నీరు సజావుగా వెళ్లేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కపిలతీర్థం, మాల్వాడి గుండం ప్రధాన కాలువలతో పాటు పలు ప్రాంతాల్లో కాలువలపై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలు తొలగింపుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మీ ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పాన్ చెరువు లో అక్రమంగా నిర్మాణాలు ఉన్నాయని చెప్పడంతో పరిశీలించారు. అక్రమ నిర్మాణాలను సర్వే చేసి అక్రమ నిర్మాణాలు ఐతే తొలగించాలని అధికారులను ఆదేశించారు. గత నెలలోనే ప్రధాన కాలువలను శుభ్రం చేయడం వలన కొంత మేరకు నీరు సజావుగా వెళుతున్నాయని, కాలువల్లో చెత్త లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అన్నారు. హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయం చేసుకుని అన్ని పనులు సజావుగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాగా తెల్లవారుజాము నుండే జేసిబి లు, ట్రిప్పర్లతో కాలువల్లో చెత్త తొలగించారు.

కమిషనర్ వెంట ఆర్డీవో రామ్మోహన్, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఎస్.ఈ. శివారెడ్డి, అర్బన్ , రూరల్ తహసీల్దార్లు భాగ్యలక్ష్మి, రామాంజులు నాయక్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, సి.పి.ఓ. దేవి కుమారి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, రమణ, లలిత, ఏ.సి.పి.లు రమణ, బాలాజీ, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**భారీ వర్షాల నుంచి ప్రజలను రక్షించడానికి అధికారులు చర్యలు చేపట్టండి..**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..**

**తుఫాన్ను ఎదుర్కొనేందుకు సిద్ధమైన అధికారుల చొరవను అభినందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**



చిత్తూరు: బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో

చిత్తూరు పార్లమెంటు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సూచించారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా , ఈ నెల 14 నుంచి 17 వరకు ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరీ ముఖ్యంగా రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున..,దీని పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఢిల్లీ నుంచి సోమవారం స్పందించారు. అల్పపీడనం నేపథ్యంలో బుధ,గురు వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., భారీ వర్షాల నుంచి ప్రజలను రక్షించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని సూచించారు.

నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు,తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలకు అవకాశం ఉందని చెప్పారు. అయితే వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు చిత్తూరు ఉమ్మడి జిల్లాలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు.భారీ వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు ,కల్వర్టులు, మ్యాన్ హోల్స్ కు అధికారులు దూరంగా ఉండాలని చెప్పిన చిత్తూరు ఎంపీ.., ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేందుకు, జిల్లా యంత్రాంగం ఎక్కడా రాజీపడకుండా తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలని ఆయన సూచించారు.

## రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్లు అప్రమత్తంగా

# ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నందు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం**

**ఎట్టి పరిస్థితుల్లో మానవ, పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలి: ఆం.ప్ర. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని విధాలా సంసిద్ధంగా ఉన్నాం: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



తిరుపతిటౌన్, అక్టోబర్ 14,మనం ప్రతినిధి: రాష్ట్రంలో దక్షిణ కోస్తా మరియు రాయలసీమలోని పలు జిల్లాల్లో బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వలన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పలు జిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన అన్ని ముందస్తు చర్యలు తీసుకుని మానవ, పశు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. సమాచార శాఖ, మీడియా, సోషల్ మీడియా తదితర మార్గాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అప్రమత్తం చేయాలని సూచించగా, తిరుపతి జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో ముందస్తుగా జిల్లా కేంద్రంలో, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేసి అందరు అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో పర్యటించి డ్రెయిన్లు ఎక్కడైనా బ్లాక్ అయిన వాటిని క్లియర్ చేయడం, జిల్లాలోని ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని, కోస్తా తీర ప్రాంతాల్లో మత్స్య కారులను అప్రమత్తం చేసి సముద్రంలోకి వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేసి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు కాలంగి, కండలేరు, కల్యాణి డ్యాం తదితర రిజర్వాయర్ ల నీటి నిలువ ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, ఇప్పటివరకు 25 శాతం వరకు మాత్రమే నిండి ఉన్నాయని తెలిపారు.

# తుఫాన్ నష్టాలను ధీటుగా ఎదుర్కొని ప్రజలను అప్రమత్తం చేయండి

**మంత్రి ఆనం అధికారులకు సూచన**



నెల్లూరు,మనం న్యూస్: క్షేత్ర స్థాయిలో ప్రతీ అధికారి అందుబాటులో ఉండి జిల్లాలో తుఫాను నష్టాలు ధీటుగా ఎదుర్కొని ప్రజలందరిని అప్రమత్తం చేయాలని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విజ్ఞప్తి చేశారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నా రు. జిల్లాలో భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో అధికారులను మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం అప్రమత్తం చేశారు.జిల్లాలో భారీ వర్షాల ప్రభావం... తీసుకున్న జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ తో మంత్రి ఆనం చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆదేశించారు . ఎలాంటి విపత్కర పరిస్థితి అయినా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని మంత్రి ఆనం అన్నారు. కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ అని మంత్రి ఆనం అన్నారు .లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు పునరావాస కేంద్రాల ఏర్పాటు అని అన్నారు. మంత్రి ఆనం సూచనలతో..ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను ఆర్డీవో పావని అప్రమత్తం చేశారు.

## ఒక్క ప్రాణ నష్టం కూడా ఉండకూడదు: కలెక్టర్

నెల్లూరు, మనం న్యూస్ రాబోయే 48 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం ఆర్ డి ఓ లు,జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ మండల ,గ్రామస్థాయి అధికారులు తప్పని సరిగా వారి హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం మరో రెండు రోజులు భారీవర్షాలు,గాలులు వీచే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ముంపుకు గురయ్యే ప్రాంతాలు ఉంటే అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ఒక్క ప్రాణనష్టం కూడా ఉండ కూడదన్నారు.కావలి,కొడవలూరు మండలంలో లోతట్టు ప్రాంతాలకు చెందిన కొద్ది మందిని తరలించి పునరావాస కేంద్రాలకు తరలించి బోజన వసతి ఏర్పాటు చేశామని కావలి ఆర్ డి ఓ కలెక్టర్ కు వివరించారు. ఇతర డివిజన్ లలో అప్రమత్తంగా ఉన్నామని ఆర్ డి ఓ లు వివరించారు.

# లక్కీ డిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది: కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ వెల్లడించారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్భ కళాక్షేత్రంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లక్కీడిప్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీగా చేరుకున్న టెండరు దరఖాస్తుదారులతో కళాక్షేత్రం కిటకిటలాడింది. ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల లక్కీడిప్ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ పూర్తయినట్లు చెప్పారు. రెండు టేబుళ్లను ఏర్పాటుచేసి ఒక్కొక్క టేబుల్ వద్ద ఇద్దరు వీడియో గ్రాఫర్లతో పూర్తి ప్రక్రియను వీడియోగ్రఫి చిత్రీకరించినట్లు చెప్పారు. ఒక టేబుల్ వద్ద తాను, మరొక టేబుల్ వద్ద జాయింట్ కలెక్టర్ పూర్తిగా ప్రక్రియను పర్యవేక్షించినట్లు చెప్పారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తుదారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3872మంది టెండర్లు దాఖలు చేయగా, 182 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 182 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులునాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, డిపో సూపరింటెండెంట్ ఆయోషా బేగం, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకూడదు

**జిల్లా కలెక్టర్ ఆదేశాలను ప్రజలు పాటించాలి: మంత్రి నారాయణ.**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): రాష్ట్రంలో తుఫాను ప్రభావం వల్ల భారీ వర్షాలు కురుస్తున్న%శీ% దున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి తుఫాను నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల పై నెల్లూరు మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న%శీ% దున లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా వర్షాల వల్ల ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో సోమవారం నుండి 17వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని అని చెప్పారు. రాష్ట్రంలో మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో కాలువలు శుభ్రం చేయాలని ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల నుండి కాలువలు ద్వారా ప్రవహించే నీటిని చివరి వరకు కూడా ప్రవహించే విధంగా ఆక్రమణ లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పట్టణం నుండి ప్రవహించే కాలువలుప్రధాన కాలువలో కలిసే చోట విశాలంగా ఉండే విధంగా అడ్డుకట్టలు లేకుండా చూడాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, త్రాగునీరు, పాలు సరఫరా చేయాలని ఆయన సూచించారు. భారీ వర్షాల వల్ల దెబ్బతిని ఇండ్లను, గృహాలను పరిశీలించి అక్కడి నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు సరఫరా చేయడానికి ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే విద్యుత్ సరఫరా మెరుగు పరచడానికి అవసరమైన మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే ఇతర మున్సిపాలిటీల నుండి సిబ్బందిని, వాహనాలను తెప్పించుకోవాలని ఆయన సూచించారు. మున్సిపల్ ప్రాంతాల్లో వరద నీటిని తొలగించడానికి సహాయక చర్యల కోసం జెసిబి లను ట్రాక్టర్లను సిద్ధం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ,డిప్యూటీవ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అడిషనల్ కమిషనర్ శర్మద,డిప్యూటీవ్ కమిషనర్ చెన్నుడు, నగర పాలక సంస్థ ఎస్.ఇ రామ్మోహన్ రావు, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి భక్తులకు సేవలు చేసిన పోలీసులకు పేరు పేరునా ధన్యవాదాలు

**శ్రీవారి బ్రహ్మోత్సవంలో ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు ప్రశంసా పత్రాలు నగదు బహుమతులు**

**భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తి కొనసాగించాలని ఆశిస్తున్నా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు**



తిరుమల,14 అక్టోబర్,మనం న్యూస్: ఇటీవల తిరుమలలో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాలలో విశేష ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించి భక్తులకు విలువైన సేవలు అందించిన పోలీస్ అధికారులు, సిబ్బందిని సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఆదర్శప్రాయమైన సేవలు చేసి, విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు–2024 వేడుకలు విజయవంతం కావడంతో తిరుపతి యొక్క ఖ్యాతి అత్యుత్తమ స్థాయిలో నిలిచిందని, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయడం వలన బ్రహ్మోత్సవం విజయవంతం అయిందని ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నాననీ అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా అన్ని బందోబస్తు విధులను విజయవంతంగా నిర్వర్తించాలని, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, రవి మనోహరాచారి శాంతిభద్రతలు, నాగభూషణరావు నేర విభాగం, రామకృష్ణ తిరుమల, శ్రీనివాసరావు సాయుధ దళం, డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది, హోమ్ గార్డులు పాల్గొని, జిల్లా ఎస్పీ నుండి ప్రశంసా పత్రాలు నగదు బహుమతులు అందుకున్నారు.

# ఈనెల 15 న జిల్లా కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు..

**జిల్లా లో భారీ వర్షాల హెచ్చరికలతో....**

**ఈ నెల 15 ,16తేదీలలో పాఠశాలలకు, అంగన్వాడి కేంద్రాలకు సెలవు**

**జిల్లా అధికారులు మొదలు గ్రామస్థాయి అధికారుల వరకు అప్రమత్తంగా ఉండండి .**

**మండల స్థాయిలో ఎంపీడీఓ లు,తహసీల్దార్ పోలీసు అధికారులు, లైన్ డిపార్ట్మెంట్స్ సమ న్వయంతో పని చేయండి.**

**క్షేత్ర స్థాయి లో ఎటు వంటి నష్టం జరిగే అవకాశం ఉన్నా ఉన్నత అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వండి.**

**అన్ని పీ హెచ్ సి లు,సి హెచ్ సి లలో డాక్టర్లు అందుబాటు లో ఉండాలి:**

**కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356 : జిల్లా కలెక్టర్**

చిత్తూరు,అక్టోబర్ 14: బంగాళాఖాతం లో అల్పపీడనం నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను,ఆర్ డి ఓ లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లను ఆదేశించారు.

సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా అధికారుల తో రానున్న మూడు రోజుల్లో వాతావరణ శాఖ వారి హెచ్చరికలతో జిల్లా లో భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యం లో జిల్లా కేంద్రం లో జిల్లా అధికారులు,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓ లు,తహసిల్దార్ లు ఎంపీడీఓ లతో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తో కలిసి జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా చెరువుల కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని,వాగులు వంకలు కాలువల వద్ద అప్రమత్తం గా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ఈ నెల 15 న నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మరియు జిల్లా లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు అంగన్వాడీ కేంద్రాలకు ఈ నెల 15,16 వ తేదీలలో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356 భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, షిఫ్టుల వారీగా 24ఐ7 సిబ్బంది పని చేయడం జరుగుతుందని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుం డాతీసుకోవాల్సిన చర్యలపై దృష్టి రైతులను అప్రమత్తం చేయాలని వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడా పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు పాడి రైతులకు అవగాహన పెంచాలని వాటి సంరక్షణ బాధ్యత పూర్తిగా చూసుకునేలా తెలియజేయాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.విద్యుత్ శాఖ అధి కారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే వెంటనే దానిని పునరుద్ధరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల వెంట వర్షాలతో చెట్లు విరిగిపడడం తదితర కారణాలతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తు తాయని ఇటువంటి సమస్యలు రాకుండా దీన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు..జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ,గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి వారి ప్రధాన కార్య స్థానాలలో అందు బాటులో ఉండాలని, ఎటువంటి విపత్తు వచ్చే అవకాశం ఉన్న ముందస్తు గా ఉన్నతాధికారులకు సమాచారం అందించి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విపత్తు సమయంలో ప్రతి ఒక్క అధికారి,సిబ్బంది మరింత బాధ్యతతో వారి విధుల ను నిర్వర్తించాలన్నారు.



వైద్య ఆరోగ్యశాఖ కు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీ హెచ్ సి లలో సకాలంలో డాక్టర్లు వైద్య సేవలు అందించేందుకు అందుబాటు లో ఉండాలని అవసరమైన మందులను అందుబాటు లో ఉండాలని ఈ దిశగా పనిచేయాలని డిఎం అండ్ హెచ్ ఓ ను కలెక్టర్ ఆదేశించారు. పూరి గుడిసెలు, శిథిలావస్థ లో ఉన్న ఇండ్లను గుర్తించి అక్కడ వారిని పునరావాస కేంద్రాలకు తరలించేలా సమీపంలోని పాఠశాలలు, కళాశాలలను పునరావాస కేంద్రాలుగా గుర్తించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు..మండల స్థాయిలో రెవిన్యూ,పోలీసు ఇతర సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ అన్ని సమ న్వయం తో పని చేయాలని సమిష్టి గా పనిచేయడం ద్వారా నష్టాలను నివారించ వచ్చునని తెలిపారు.భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా నష్టం జరిగితే అందుకు సంబంధించిన నివేదికలను పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ఉన్నతాధికారులకు పంపాలన్నారు. ప్రతి శాఖకు చెందిన అధికారి మరియు ఎంపీడీఓ లు, తహసిల్దార్లు ముఖ్యమైన రికార్డులను సురక్షితమైన చోట భద్రపరచాలన్నారు. అన్ని మున్సిపాలిటీలలో పంచాయతీలలో గల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని, వర్షాల కారణంగా ఈదురు గాలులతో ఫ్లెక్సీ ల వల్ల ప్రమాదం జరగకుండా వెంటనే తొలగించేలా మున్సిపాలిటీ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విపత్తు అనంతరం రిలీఫ్ ఆపరేషన్లకు అవసరమైన సామాగ్రిని సిద్ధం చేసుకోండి: జిల్లా ఎస్పీ జిల్లా లో భారీ వర్షాల కారణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండడంలో భాగంగా మండలాల వారీగా కల్వర్టులు, బ్రిడ్జిలు, కాజ్ వే ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్ పి సూచించారు ఈదురు గాలులతో చెట్లు విరిగిపోవడం జరుగు తుందని వీటిని వీటిని తొలగించడానికి అవసరమైన జెసిబిలు, లేబర్ ను, తదితర సామాగ్రిని ముందస్తుగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అందరు అధికారులు సమిష్టిగా పనిచేసే విపత్తును ఎదుర్కోవాల్సిన అవసరం కలదన్నారు ఈ సమావేశంలో ఎస్ ఈ పి ఆర్ శంకర్ నారాయణ, జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు,ఆర్ డ బ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి, డీఈఓ దేవరాజులు, హౌసింగ్, డ్వామా పీడీ లు పద్మనాభం,రవికుమార్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ,డాక్టర్ ప్రభాకర్, డిపిఓ లక్ష్మి, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి**



శ్రీకాళహస్తి, అక్టోబర్ 14,మనం న్యూస్.బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న నాలుగు రోజుల్లో అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికలు జారీ చేసిందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంత ప్రజలు కూడా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్దంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డికోరారు. ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలంటూ పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,అగ్నిమాపక, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో ఎవరూ నివాసం ఉండవద్దని, అలాంటి ఇళ్లపై మునిసిపల్, గ్రామ పంచాయతీ అధికారులకు ముందే సమాచారం తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పిస్తామని తెలిపారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాం తాలు, నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరూ వెళ్లొదని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాధులకుగురైన వారికి తక్షణ చికిత్స అందేందుకు గ్రామ వార్డు సచివాలయ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు అందరు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.అదేవిదంగానే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవి నాయుడు సూచించారు.

# తుఫాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తం

**విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లు**

**డివిజన్ల స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు**

**ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు**

తిరుపతి, అక్టోబరు 14ః తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వుండాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్ పిడిసిఎల్ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలో తుఫాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. కడప సర్కిల్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్ట్స్, ఐటి) పి. అయూబ్ ఖాన్, నెల్లూరు సర్కిల్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (ఎనర్జీ కన్సర్వేషన్, క్వాలిటీ కంట్రోల్) కె. ఆదిశేషయ్య, తిరుపతి సర్కిల్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (ఓ%ు%ఎమ్) డి.ఎస్. వరకుమార్, కర్నూలు సర్కిల్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (ట్రైనింగ్) ఆర్. పద్మ, అనంతపురం సర్కిల్ కు జనరల్ మేనేజర్ (ఐటి, శాప్) సిహెచ్ రామచంద్ర రావులను నోడల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. సంస్థ పరిధిలో సర్కిల్స్, డివిజన్స్ స్థాయిల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడం కోసం అధికారులు/ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు అందుబాటులో వుండాలన్నారు. వర్షం కురుస్తున్న సందర్భాల్లో ప్రజలు విద్యుత్



స్తంభాలను తాకవద్దని, లైన్ల కింద నిల్చో వద్దని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగిపడడంలాంటి సంఘటనలను గుర్తించినట్లయితే తక్షణమే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులు/ సిబ్బందికిగానీ లేదా టోల్ ఫ్రీ నంబర్లు:1912 లేదా 1800 425 155333కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

# తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలి.

**మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు .**

శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గారి సూచనల మేరకు తుఫాన్ పట్ల గ్రామాల్లోని రైతులు వ్యవసాయ పొలంలోకి వెళ్లి చెట్ల కింద నిలబడడం, కరెంటు స్తంభాల పక్కన ఉండటం, అదేవిధంగా పొలాల్లోకి వెళ్లినప్పుడు పిడుగులు ఉరుములతో కూడిన వర్షంలో ఉండడం మంచిది కాదని అదేవిధంగా తెలుగు గంగ కాలువ పొంగిపొర్లుతుండగా పిల్లలను ఇంటి నుంచి వెలుపలకు రానీయకుండా అదుపు చేయడం తదితర కార్యక్రమాలను రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు కోరారు. గ్రామాల్లో ఏ విధమైన సంఘటనలు జరిగిన పోలీసు వ్యవస్థ, ఇరిగేషన్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వారు స్పందించని ఎడల గ్రామస్థాయి నాయకులకు తెలియజేసిన యెడల ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని, మండల కార్యాలయ సిబ్బంది, ఎంఆర్ఓ, ఎండిఓ అందరూ అధికారులు కూడా అందుబాటులో ఉంటారని మండల విలేకరులకు కూడా తెలియజేయాలని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ప్రజలను కోరారు. ఈ వర్షాభావంతో గ్రామాల్లో పారిశుద్ధ్యంలోభించడంతో గ్రామ కార్యదర్శులు బ్లీచింగ్ చేయడం, పిహెచ్ సి సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టడం, సర్పంచులు ,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.



## మద్యం దుకాణాలను పారదర్శకంగా ప్రశాంతంగా లాటరీ పద్ధతి లో కేటాయింపు: జిల్లా కలెక్టర్

**చిత్తూరు జిల్లా లో ప్రభుత్వ నూతన మద్యం విధానం లో భాగంగా**

చిత్తూరు,అక్టోబర్ 14 : జిల్లా లో ప్రభుత్వ నూతన మద్యం విధానం లో భాగంగా మద్యం దుకాణాలను పారదర్శకంగా ప్రశాంతంగా లాటరీ పద్ధతి లో కేటాయింపు ప్రకియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.. సోమవారం చిత్తూరు జిల్లా కేంద్రంలో ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లాటరీ పద్ధతి లో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల ప్రారంభమైన లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యం లో ప్రశాంతంగా నిర్వహించిన దుకాణాల కేటాయింపు ప్రక్రియ మధ్యాహ్నం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా,పారదర్శంగా మద్యం దుకాణాల కేటాయింపు లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు,ఈ ప్రక్రియ ను పూర్తి గా వీడియో గ్రాఫర్లతో వీడియోగ్రఫి చిత్రీకరించినట్లు తెలిపారు. ఆయా షాపులకు టెండర్లు దాఖలు చేసిన దరఖాస్తు దారుల సమక్షంలోనే లక్కీడిప్ తీసి షాపు దక్కించుకున్న వారి పేరును ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 104 మద్యం దుకాణాలకు 2,266 మంది టెండర్లు దాఖలు చేయగా,104 మద్యం షాపులకు లక్కీడిప్ ద్వారా 104 మందిని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ లక్కీడిప్ కార్యక్రమంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ విజయ్ శేఖర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడప్(%ూజుజుణూా%) మరియు డి.ఆర్.డి.ఎ సంయుక్తంగా అక్టోబర్ నెల 17వ తేదిన బుధవారం స్థానిక పలమనేరు %ూఎజ=% ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించబడును అని చిత్తూరు జిల్లా నైపుణ్యాభివృది అధికారి యం గుణశేఖర్ రెడ్డి గారు తెలిపారు.

## ఈ జాబ్ మేళా

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో RAPIDO, Dr REDDY%µ%s LABORATIRIES FOUNDATION, CREDIT ACCESS GRAMEEN LTD వారు జాబ్ మేళా లో పాల్గొంటున్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి, ఇంటర్, %ు×% మరియు డిగ్రీ ఫెయిల్/పాస్ అయిన 18 సం" నుండి 35 సం" మధ్య వయస్సు కలిగిన స్త్రీ మరియు పురుష అభ్యర్థులు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు సిసింద్రి (8465830771),లోకేష్(9963561755).

## ఫర్ స్ట్రోక్ల్/పత్రికా ప్రకటన

చిత్తూరు జిల్లా: వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నెల14 వ తేదీ సోమవారం (నేడు)అన్ని పాఠశాలలకు, అంగన్ వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈఓ నిర్ణయం తో స్థానిక భక్తులకు ఇబ్బంది

శ్రీకాళహస్తి, అక్టోబర్ 14,మనం న్యూస్. శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి తీసుకున్న నిర్ణయం వల్ల స్థానిక భక్తుల కు ఇబ్బంది కరంగా ఉందని మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు చిట్టివేలు జయగోపాల్ పేర్కొన్నారు. ఉదయం నుండి ఎనిమిదిన్నర గంటల వరకు ,రాత్రి 8నుండి ఏకాంత సేవకు ఎక్కువగా పట్టణంలోని ప్రజలు దర్శనానికి వస్తారు వారిని దక్షిణ గాలిగోపురం వద్ద ఉన్న పి ఆర్ ఓ కార్యాలయం వద్ద మహిళలు ,ప్రజలు ఆధార్ కార్డు ఎత్తుకొని పోయి అక్కడ చూపించి స్లిప్పు తీసుకొని మరలా దర్శనానికి వచ్చి కంచు గడప దగ్గర చూపించి అది కూడా సాధారణ క్యూలో పంపించేందుకు ఏర్పాటు చేయడం అనేది చాలా తప్పుడు నిర్ణయం అని అయన తెలిపారు. ఈ నిర్ణయాన్ని అధికారులు ఆలోచించాలని,ఎమ్మెల్యే కూడా ఒకసారి ఆలోచించి సూచనలు చేయాలని కోరారు.

## మురుగు కాలువల మారమ్మతులతో పట్టణ విధుల్లో నిలువని మురుగు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 14,మనం న్యూస్. శ్రీకాళహస్తి పట్టణం లో చిన్నపాటి వర్షానికి కూడా మురుగు కాలువల నుంచి మురుగు నీరు పట్టణ విధుల్లో చేరేవి. ప్రస్తుతం మురుగుకాలువలు బాగుండడంతో భారీ వర్షాలకు సైతం నీరు నిలువకుండా సక్రమంగా ప్రధాన కాలువలోకి వెళుతోంది.టీడీపీ అధికార%శీ% లోకి రాగానే ఎమ్మెల్యే బొజ్జల మురుగు కాలువల మరమ్మతులు, సిల్ట్ తొలిగింపు పనులకు నిధులు వెచ్చించి మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. దీంతో వర్షాలు కురుస్తున్నా పట్టణ ప్రధాన విధులు మురుగునిరు నిలువ లేకుండా ఉన్నాయి.ద



## మున్సిపల్ లోతట్టు ప్రాంతాల పరిశీలన



శ్రీకాళహస్తి, అక్టోబర్ 14,మనం న్యూస్.తుఫాను హెచ్చరిక తో ప్రాజెక్ట్ వీధి లో సోమవారం మున్సిపాల్ కమిషనర్ పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలవలను పరిశీలించారు. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూడాలనిసిబ్బంది ని ఆదేశించారు. ఆయన తో పాటు మున్సిపాలిటీ సిబ్బంది, యూనిట్ ఇంచార్జ్, అర్ముగం, కార్యకర్తలు, శణ్ ముగం, సునీల్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన కార్యక్రమంలో దళిత నాయకులు కన్నన్



కుప్పం అక్టోబర్ 14 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి గరిగచినేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ గత కొద్ది రోజులకు ముందు మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా అతనికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరందరూ 10 సంవత్సరాలలోపు వయస్సు గల చిన్నారులు కావడం గమనార్హం. పైగా బాధ్యత కుటుంబ సభ్యులు దళిత సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబీకులు అన్న సమాచారం తెలుసుకున్న దళిత నాయకులు, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ బాధిత కుటుంబ సభ్యులకు తన వంతు సాయంగా 5వేలు రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఆర్ముగం, యూనిట్ ఇంచార్జ్ చంద్ర, గ్రామ టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, బంగారు,గుణశేఖర్,పాండియన్ మరియు గరిగచినేపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు, యువత పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కుప్పం, అక్టోబర్ 14 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి 9వ వార్డు మోడల్ కాలనీకి చెందిన కన్నప్ప అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కన్నప్ప కుటుంబ సభ్యులకు మోడల్ కాలనీలోని స్థానికులు వారికి తోచిన విధంగా ప్రతి ఒక్కరు ఆర్థిక సాయం చేశారు. కాలనీ ప్రజలు చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.5 వేల రూపాయలు మృతుని కుటుంబానికి స్థానికులు ప్రజల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గని, వెంకటేష్, అంజేత్, బుజ్జి, ముబారక్, చాన్, అస్లం, నవాజ్, మంజు, శివ పాల్గొన్నారు.



## వర్షాలలో రైతులు పొలాల్లో పలు జాగ్రత్తలు పాటించాలి



శాంతిపురం మండలం అక్టోబర్ 14 మనం న్యూస్: వాతావరణ శాఖ వారి తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు, సత్వర చర్యల గురుంచి రైతాంగానికి శాంతిపురం మండల వ్యవసాయ అధికారి అప్పోజి పాటించాలని తెలిపారు. ముఖ్యంగా వరి పంట : పంట గింజ గట్టిబడి కోతకు సిద్దముగా వున్న వరిలో సత్వరమే కంబైన్డ్ హర్వెస్టర్ ఉపయోగించి ,వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతములో వర్షమునకు తడవకుండా ఆర బెట్టుకోవడం,తగినన్ని టార్పలిన్ ,పాలిథిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం ,తుఫాను వెలిసిన తరువాత ఆ ధాన్యమును ఆరబెట్టుకునే విధముగా వుండటం చేయవలసి వుంటుంది.వరి పంట కోసి పనలు చేనులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి గూడు/కుప్పలు పోసి పంటను వర్షములు నుండి తడవకుండా చూడటం,తడిసిన వాటికి మొలకలు రాకుండ 5% ఉప్పు ద్రావణం పిచికారీ పై ముందస్తుగా దిగువశ్రేణి క్షేత్ర సహాయకులు అవగాహన కల్పించడం చేయ వలసినదిగా తెలుపుట మైనది.అదే విధముగా మెట్ట పంటలు అయినటువంటి ఖరీఫ్ పత్తి,మిరప పంటల చేనులలో వర్షపు నీరు నిలవ కుండా, వర్షపు నీరు వేగముగా, సులభముగా కొట్టుకు పోయే విధముగా చేల గట్లలో ఎక్కువ సంక్యలో వాలుకూ నిలువుగా గండ్లు చేయటం జరగాలి.పత్తి పంట 3 వ తీతకు కాయలు విచ్చుకుని పత్తి తీతకు సిద్ధమైన కాయలనుండి పత్తి ని తీయడం,మిరపలో తయారైన పచ్చి మిరప ,పండు మిరపను చేను నుండి కోసి,అధిక వర్షముల నుండి కాయలు తడవకుండా,బూజు పట్టకుండా కాపాడు కోవచ్చు అన్నారు.

## శిథిలావస్థ గృహాలను పరిశీలించిన కార్యక్రమం

**ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర ఏపీఎస్ ఆర్ టి సి వైస్ చైర్మన్**



కుప్పం అక్టోబర్ 14 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ సంబంధించి3 వార్డు బాబు నగర్ కాలనీలో శిథిలావస్థలో ఉన్న గృహాలను తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ... బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వల్ల భారీ వర్షాలు రానున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో బాబు నగర్ కాలనీ వాసులకు సదుపాయాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. భారీ వర్షాలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టిడిపి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదిక పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలి

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



కుప్పం అక్టోబర్ 14 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గంలో సంబంధించి వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వర్ష ప్రభావ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులని ఆదేశించిన టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ బంగాళాఖాతం లో అల్పపీడనం కారణంగా ఈ నెల 13వతేది నుంచి 16 తేదీ వరకు చిత్తూరు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న వర్షాలకు వరద ప్రభావానికి లోనయ్యే వివిధ ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన చర్యలను చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని కుప్పం రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ అధికారులని , మరియు సచివాలయం కార్యదర్శులను ఆదేశించారు. ముంపు ప్రాంతాలన్నీ గుర్తించి జాగ్రత్తలు పాటించాలని జనజీవనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, పారిశుధ్యం అందించాలని, అలాగే అత్యవస సేవల నిమిత్తం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయలలో షిఫ్ట వారిగా సిబ్బందిని నియమించామని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వర్షపు నీటి ప్రవాహం జనావాసాల్లో ఆగిపోకుండా ఎప్పటికప్పుడు డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు. కుప్పం పట్టణ వ్యాప్తంగా ప్రధాన మార్గాలు, అండర్ గ్రౌండ్ బ్రిడ్జిల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వర్షపు నీరు తోడివేయాలని కమిషనర్ ను ఆదేశించారు. భారీ వర్షాల ప్రభావానికి గురయ్యే అన్ని ప్రదేశాల్లో ప్రజాజీవనానికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కుప్పం మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.


## వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

1.తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు. 2. తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు. 3.విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు. 4.విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియ చేయవలెను. 5.పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. 6.ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు. 7.బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి. 8.కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు. 9.చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి. 10.ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. 11.గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. 12.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. 13.ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను. 14.వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను,లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. 15.కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. 16.ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన విద్యుత్ సబ్స్టేషన్ వారికి గాని %జీూవీ,ాఖూవీ,ావీ% లేదా %ాూజు% దృష్టికి తీసుకెల్లాలి.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో యూజీ మరియు పి జి కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

కుప్పం అక్టోబర్ 14 మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయం నందు 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించి యు.జీ. మరియు పీ.జి. కోర్సులలో ప్రవేశానికి గాను 14వతేది నుండి 25 వతేది వరకు స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి.ద్రావిడ విశ్వావిద్యాల భాగస్వామ్య రాష్ట్రాల కోటా (%శీష్ట్రవతీ ఢ్ఫేవ నబశ్మీు శ్రీవట్శీజవతీ ంఖ్యేం%) కు సంబంధించిన మిగిలిన సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవలసిందిగా డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య %ఎ%. శ్యామల తెలియజేయడమైనది. పూర్తి వివరములు కొరకు ద్రావిడ విశ్వవిద్యాలయ వెబ్ సైట్ (%ఃఃఃఃఎ.ఁఖుజఱఎఱఖుఅబఅఅజవతీంఁఎ.ఫః.అఅ%) ను సందర్శించవలసినదిగా కోరడమైనది.


## అదుపుతప్పి బోల్తాబడ్డ కారు ఒకరు మృతి



శాంతిపురం మండలం అక్టోబర్ 14 మనం న్యూస్: కడపల్లి కస్తూరిబా పాఠశాల వద్ద కుప్పం పలమనేరు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఒకరి పరిస్థితి విషమంగా ఉంది ఇద్దరు వ్యక్తులకు గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. స్థానికుల కథనం మేరకు శాంతిపురం మండలం రాళ్ళబూదుగూరు గ్రామానికి చెందిన జమీర్ అహ్మద్, మహమ్మద్ సిద్ధిక్, తమిళ రాష్ట్రం తమిళనాడు రాష్ట్రం చెందిన లోకేష్,తరుణ్ రాళ్ళబూదుగూరు వద్ద నుండి కుప్పం వైపుగా కారులో వెళుతుండగా కడపల్లి వద్ద అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న దిమ్మెకు ఢీకొని పక్కనున్న పొలాలలో పడింది ఇందులో జమీర్ అహ్మద్ అక్కడే మృతి చెందగా మిగిలిన ముగ్గురిని స్థానిక ఆసుపత్రికి వైద్యం కోసం 108 ద్వారా కుప్పం పిఇఎస్ ఆసుపత్రికి తరలించారు. మొహమ్మద్ సిద్దిక్ పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి తిరుపతి లోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలకు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**అధికారులతో టీటీడీ ఈఓ జె.శ్యామల రావు**





తిరుమల,14అక్టోబర్,మనం ప్రతినిధి: తిరుపతికి భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని టీటీడీ ఈఓ జె.శ్యామల రావు ఆదేశించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికపై టీటీడీ అడిషనల్ ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆయన అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ 48 గంటల్లో తిరుపతిలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందనే వాతావరణశాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని కోరారు.

2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో టీటీడీ 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ఈ ప్రణాళిక బాగుందనీ, మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈఓ స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈఓ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు, తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

కొండ చరియలపై ప్రత్యేక నిఘా ఉంచాలనీ, ఘాట్ రోడ్లలో ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ శాఖ విద్యుత్తు అంతరాయ పరిస్థితిల్లో జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఐటీ విభాగం భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య శాఖ అంబులెన్సు లను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలనీ, ఘాట్ రోడ్డులలో జేసీబీ, ట్రక్కులు, ట్రాక్టర్లు తగిన సిబ్బందిని సంసిద్ధంగా ఉంచుకుని సమాయత్తంగా ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే అగ్ని మాపక సిబ్బంది వేగంగా స్పందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, టీటీడీ సోషియల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో టీటీడీ జేఈఓలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సిఈ సత్య నారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు మరియు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ వి వైద్య కళాశాలలో 2024వ సంవత్సరపు

# ఎంబీబీఎస్ మొదటి సంవత్సరపు క్లాసులు ప్రారంభం





తిరుపతి,14అక్టోబర్,మనం ప్రతినిధి: ఎస్ వి వైద్య కళాశాల లో మొదటి సంవత్సరం యం.బి.బి.ఎస్. నూతన వైద్య విద్యార్థి, విద్యార్థినులకు ఒరియంటేషన్ క్లాసులు ప్రారంభం. వైద్యు నారాయణ హరి అన్నట్టుగా, తల్లి తండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టుదలతో వైద్య విద్యను అభ్యసించాలి.

ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్, మాట్లాడుతూ మొదటి సంవత్సరం వైద్య విద్యార్థి, విద్యార్థులను ఉద్దేశించి, మంచి వైద్యులుగా తీర్చిదిద్దే బాధ్యత వైద్య ఆధ్యాపకులకు అప్పగించినందుకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల నందు 14.10.2024 సోమవారం ఉదయం 10.00 గంటలకు యం.బి.బి.ఎస్. 2024-25 (విద్యా సంవత్సరానికి) అడ్మిషన్ పొందిన విద్యార్థి, విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులకు వైద్య కళాశాల నందు బోధనా పద్దతులపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రుయా సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు ఈ సందర్భంగా తెలిపారు . విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి మెడికల్ సీట్లను పొందారని, తల్లిదండ్రులు అభీష్టం మేరకు నాణ్యమైన వైద్యవిద్యను అభ్యసించి, వృత్తిలో రాణించి రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించి ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్ వి వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఫ్రీ జోన్ గా పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం విద్యను మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం పై దృష్టి కేంద్రీకరించి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎస్ వి వైద్య కళాశాల నందు వైద్య విద్య నందించడంలో ఎల్లవేళలా నూతన ఆలోచనలకు ప్రోత్సాహం అందిస్తామని తెలియజేశారు.

వైద్య వృత్తిలో ప్రవేశించిన తరువాత పేద రోగులకు విశిష్ట సేవలు అందించి రుయా ఆసుపత్రి ప్రతిష్ట ఇనుమడింప చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ బి.పార్ధసారధి రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో మహోన్నతమైనదని "వైద్యో నారాయణ హరి:" అన్న వేదోక్తి మేరకు వైద్యులు ప్రత్యక్ష దేవుడితో సమానమని పేర్కొన్నారు. వైద్య విద్యను అభ్యసించడంలో ఎటువంటి భయాందోళనలకు లోనుకాకుండా, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండి వైద్యవిద్యను విజయవంతంగా పూర్తిచేయాలన్నారు.

అనాటమీ, ఫిజియాలజీ, మరియు బయో కెమిస్ట్రీ విభాగాధిపతులు మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థినిలను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైద్య విద్యార్థి, విద్యార్థినీలు క్రమశిక్షణతో తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా ఉత్సహంతో విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని తెలిపారు.

వైద్య విద్యార్థులు, విద్యార్థినీలు ఎప్పుడైనాసరే ఎటువంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకుని రావడం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు

తదనంతరం నూతనంగా విచ్చేసిన విద్యార్థి, విద్యార్థినీల పరిచయ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు (పరిపాలన ) , డాక్టర్ సునీత సిరిగిరి, (అకాడమిక్), డాక్టర్ బి ఎస్ ఎన్ మూర్తి, (పరిశోధనలు ), డాక్టర్ పాహిం, డాక్టర్ సుజాత, వైద్యులు వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్- శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల

# నూతన విద్యార్థినులకు ఒరియంటేషన్

**తల్లి తండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టుదలతో వైద్య విద్యను అభ్యసించాలి**

**స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి ఆర్.వి. కుమార్ హితబోధ**






తిరుపతి,14 అక్టోబర్,మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ కు అనుబంధంగా వన్న శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల నందు సోమవారం యం.బి.బి.ఎస్. 2024-25 (విద్యా సంవత్సరానికి) అడ్మిషన్ పొందిన విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులకు వైద్య కళాశాల నందు బోధనా పద్దతులపై ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ విచ్చేశారు. డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ బిట్లా. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉషా కళావత్, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ నాగరాజు, డాక్టర్ ముక్తేశ్వరయ్య, కలిసి సంయుక్తంగా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి మెడికల్ సీట్లను పొందారని, తల్లిదండ్రులు అభీష్టం మేరకు నాణ్యమైన వైద్యవిద్యను అభ్యసించి, వృత్తిలో రాణించి రోగులకు నాణ్యమైన వైద్యసేవలను అందించి ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్విమ్స్ యూనివర్సిటీకి సంబంధించిన సమాచారాన్ని ఇదివరకే స్విమ్స్ వెబ్ సైట్ నందు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంటూ, స్విమ్స్ ను ర్యాగింగ్ ఫ్రీ జోన్ గా పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం విద్యను మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసం పై దృష్టి కేంద్రీకరించి శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్విమ్స్ నందు వైద్య విద్య నందించడంలో ఎల్లవేళలా నూతన ఆలోచనలకు ప్రోత్సాహం అందిస్తామని తెలియజేశారు. వైద్య వృత్తిలో ప్రవేశించిన తరువాత రోగులకు ప్రత్యేకించి పేదలకు విశిష్ట సేవలు అందించి స్విమ్స్ ప్రతిష్ట ఇనుమడింప చేయాలని సూచించారు.

స్విమ్స్ డీన్ డాక్టర్ అల్లాడి మోహన్ గారు మాట్లాడుతూవైద్య వృత్తి ఎంతో మహోన్నతమైనదని "వైద్యో నారాయణ హరి:" అన్న వేదోక్తి మేరకు వైద్యులు ప్రత్యక్ష దేవుడితో సమానమని పేర్కొన్నారు. వైద్య విద్యను అభ్యసించడంలో ఎటువంటి భయాందోళనలకు లోనుకాకుండా, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండి వైద్యవిద్యను విజయవంతంగా పూర్తిచేయాలన్నారు. శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా కళావత్ విద్యార్థినిలను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థినీలు క్రమశిక్షణతో తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా ఉత్సహంతో విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థినీలు ఎప్పుడైనాసరే ఎటువంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకుని రావడం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు.

తదనంతరం నూతనంగా విచ్చేసిన విద్యార్థినీల పరిచయ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలకు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ చేతుల మీదుగా ఎప్రాన్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరరావు డాక్టర్ శ్రీకాంత్, డిప్యూటి రిజిస్ట్రార్ యర్రామరెడ్డి, మెడికల్ కాలేజ్ వైద్యులు, అసిస్టెంట్ డైరెక్టర్ శశికళ, సూపరింటెండెంట్ ధనలక్ష్మి, సిబ్బంది, విద్యార్థినులు మరియు విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కార్యక్రమం


**వాల్మీకి కులస్తులు**



కుప్పం అక్టోబర్ 14 మనం న్యూస్: కుప్ప మున్సిపాలిటీకి సంబంధించివాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం పట్ల నియోజకవర్గ వాల్మీకి కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో..ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో భాగంగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన ఇచ్చిన హామీ ప్రకారం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర కులస్తుల రకాల వాంఛ అయిన వాల్మీకులను షెడ్యూల్ తెగలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకుల అభివృద్ధి తెలుగుదేశం తోనే ప్రారంభం అయిందని, ముఖ్యంగా కుప్పం నియోజకవర్గంలో వాల్మీకుల సౌకర్యార్థం క్రిష్ణగిరి పలమనేరు జాతీయ రహదారికి ఆనుకుని కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణానికి కేటాయించడంతో పాటు సుమారు రెండు కోట్ల రూపాయల నిధులను భవన నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. వైసిపి అధికారం చేపట్టిన అనంతరం భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని, ఆ నిర్మాణాన్ని సైతం నేటి ప్రభుత్వంలో చంద్రబాబు సహకారంతో పూర్తిచేసి వాల్మీకి కులస్తులకు అందుబాటులోనికి తెస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ , మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్ , కౌన్సిలర్లు దాము , సురేష్ మరియు మాజీ జెడ్పిటిసి బెటప్ప నాయుడు వాల్మీకి కులస్తులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నెల్లూరు రూరల్ లో ఘనంగా ప్రారంభమైన పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో పల్లె పండగ వారోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆమంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో డ్రైన్ లకు , సిసి రోడ్లు కు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు ఈ పల్లె పండగ కార్యక్రమం ఉంటుందని, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాల్లో 2 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు,డ్రైయిన్లు, మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నాం అని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారు అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయటమే మా జెండా – అజెండా అని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు. పై కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. గంగా భవాని, ఎం.పీ.డీ.ఓ. శైలేంద్ర బాబు, క్లస్టర్ ఇన్చార్జ్ జలదంకి సుధాకర్, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎం.పీ.పీ. బూడిద విజయ్ కుమార్ యాదవ్, సర్పంచ్ కుందుకూరు రమణమ్మ, ఎం.పీ.టీ.సీ. సాదినేని హనుమాయమ్మ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ అల్లా భక్షు, ఉపసర్పంచ్ మల్లినేని వేణునాయుడు, టీడీపీ నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు, నెట్టం చిరంజీవి నాయుడు, వాకా వెంకటేశ్వర్లు యాదవ్, దాసరి అశోక్, కొంగర శ్రీనివాసులు నాయుడు, గుటూరు భాస్కర్ నాయుడు మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కావలి పరిసర ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండా వర్షాలు

**తీర ప్రాంతంలో పర్యటించిన ఆర్డిఓ వంశీకృష్ణ**

**ప్రజలను అప్రమత్తం చేసిన అధికార యంత్రాంగం**






కావలి, మనం న్యూస్, అక్టోబరు 14: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన తీవ్రతతో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోనీ ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిచింది. కావలి డివిజన్ లోని కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు మండలాల్లో ఆదివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. సోమవారంకావలి పట్టణంలోని ట్రంకు రోడ్ లో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు.

మండల పరిధిలోని తుమ్మల పెంట సముద్ర తీరంలో సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నా. 20 మీటర్ల దూరంలో సముద్రపు అలలు దరిని తాకుతున్నాయి. మత్స్యకారులు సముద్రపు వేటకు వెళ్ళొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. కావలి తీరప్రాంతం లోని తుమ్మలపెంట, కరేటి వారి పాలెం తదితర ప్రాంతాలను ఆర్డీవో వంశీ కృష్ణ పర్యటించారు. కావలి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీటితో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. పట్టణంలోని పాత శివాలయం వీధిలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో రోడ్లపై నీరు పొంగి ప్రవహిస్తున్న వైనం దర్శనమిచ్చింది. తద్వారా పాదచారులు, వాహన చోదకులు, ఆయా రకాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

# కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా బాధితులకు సత్వర స్పందన

**మేయర్ స్రవంతి జయవర్ధన్**




నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా బాధితులకు సత్వర స్పందన అందించి అవసరమైన సహాయ సహకారాలను అందించనున్నామని మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలిపారు. నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా అందుతున్న సహాయక చర్యలను మేయర్ సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. జేసిబి ల సహాయంతో డ్రైను కాలువల్లో పూడికతీత పనులను నిర్వహిస్తూ, వర్ష ప్రభావం తగ్గేంతవరకు పనులు జరిగేలా పర్యవేక్షించనున్నామని మేయర్ చెప్పారు. లోతట్టు ప్రాంతాలు వారు వర్షాల నేపధ్యంలో స్థానికంగా సమస్యలు ఏర్పడితే 0861 2356777, 0861 2316777 నెంబర్లకు సమాచారం అందించి నగర పాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని మేయర్ సూచించారు. అవసరమైన ప్రాంతాలకు మంచినీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడిరచారు. ప్రజలంతా వర్షాలకు ఇండ్లలోనే ఉండి రక్షణ పొందాలని, అవసరమైన సమయంలో మాత్రమే బయట సంచరించాలని మేయర్ సూచించారు. అనంతరం హెల్ప్ లైన్ కి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే తగిన సహాయ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్యేను కలిసిన పలువురు అధికారులు









కావలి, మనం న్యూస్, అక్టోబరు 24: కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని పలువురు అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నివాసంలో అధికారులు కలిశారు. కావలి ఎలక్ట్రికల్ ఏడిఈ రవి కుమార్ ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. రానున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తూ ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. సందర్భంగా ఎలక్ట్రికల్ ఇఇ బెనర్జీ ఉన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని డ్వామా పిడి గంగా భవాని సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. కావలి సబ్ రిజిస్ట్రార్ సుమలత కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ప్రజలకు మెరుగైన, అవినీతి రహిత సేవలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని ఆర్డీవో వంశీ కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. వర్షాలు నేపథ్యంలో పలు అంశాలపై ఆర్డీవో వంశీకృష్ణతో చర్చించారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

## రూరల్ పరిధిలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

**పలు ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు పలు ఆదేశాలు**

**లోతట్టు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**



నెల్లూరు, మనం న్యూస్ : నెల్లూరు జిల్లాలో తుఫాను ప్రభావం నేపథ్యంలో నేపథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోమవారం ఉదయం నుంచి విస్తృతంగా పర్యటిస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవసరం ఉన్న రూరల్ ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచే అవకాశాలు ఉండడంతో అక్కడ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పంట కాలువ ద్వారా వర్షపునీరు వేగంగా వెళ్లేలా ప్రొక్లైన్ల ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ,జనసేన, బిజెపి కూటమి నేతలు స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఇప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే సంప్రదించాలన్నారు.

## జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**ఎంపీ వేమిరెడ్డి**



నెల్లూరు, మనం న్యూస్ నెల్లూరు జిల్లాకు భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సూచించారు. అధికారులు, సిబ్బంది ఎక్కడా ముప్పు వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాలు కురవనున్న నేపథ్యంలో చెరువులు, కాలువలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లోను బయటకి వెళ్లొద్దని సూచించారు. ముఖ్యంగా చెట్ల క్రింద, కరెంటుస్తంభాల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని చెప్పారు. తీర ప్రాంతాల్లోని ప్రజలు, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు. అధికారులు వర్షపు నీటి ప్రవాహానికి సంబంధించి ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే నివారణ చర్యలు చేపట్టేందుకు, ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

## అప్రమత్తంగా ఉండండి జిల్లా ప్రజలకు ఆదాల సూచన



నెల్లూరు, మనం న్యూస్: జిల్లాకు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. తుఫాను సమయంలో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం తోపాటుగా పిడుగులు పడే ప్రమాదం ఉంటుంది కాబట్టి పశువుల కాపరులు, రైతులు, ప్రజలు అప్రమత్తంగా వ్యవహ రించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలు బయటకి వెళ్లకుండా, ముఖ్యంగా చెట్ల క్రింద, కరెంటుస్తంభాల క్రింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తీర ప్రాంతాలోని ప్రజలు, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలలోకి వెళ్లాలని కోరారు.

## జలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి**



కావలి, మనం న్యూస్, అక్టోబరు 14: నెల్లూరు జిల్లాకు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కావలి నియోజక వర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కావలి నియోజకవర్గం వైసిపి ఇంఛార్జి, మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తుఫాను సమయం లో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం మరియు పిడుగులు పడే ప్రమాదం ఉంటుంది కాబట్టి పశు వుల కాపరులు, రైతులు మరియు ప్రజలందరూ అప్రమత్తం గా వుండి అవసరమైతే తప్ప బయటకి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు. ముఖ్యంగా చెట్ల కింద మరియు కరెంటు స్తంభాల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటు జాగ్రత్తలు వహించాలన్నారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు మరియు మత్స్యకారులు ఇలాంటి సమయం లో వేటకు వెళ్ళకుండా అప్రమత్తం గా ఉండి సురక్షిత ప్రాంతాలలో వుండాలని కోరడమైనది.

## ప్రజలు అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు జిల్లాకు తుఫాను హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా ప్రజలకు మరి లిముఖ్యంగా నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ నగర నియోజకవర్గఇన్చార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం విజ్ఞప్తి చేశారు. తుఫాను సమయం లో తీవ్రమైన పెనుగాలులు వీచే అవకాశం ఉందని, పిడుగులు పడే ప్రమాదం ఉంటుందని, కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా వుండి అవసరమైతే తప్ప ఇంట్లో నుంచి బయటకి వెళ్లకుండా మరి ముఖ్యంగా కరెంటు స్తంభాలు,సెల్ ఫోన్ టవర్స్ చెట్ల కింద ఉండకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తం వుండాలని కోరారు .అలాగే వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను అప్రమత్తం చేసి.. తుఫాను వలన ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా వారిని కాపాడాలని కోరారు.



## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన గిరి ధర్ రెడ్డి

నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21,22 డివిజనులలో తూఫాన్ కారణంగా భారీ వర్షం కురుస్తుండడంతో ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ సోమవారం అధికారులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఈఈ శేషగిరిరావు,స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండండి

**మేయర్ స్రవంతి జయవర్ధన్**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): వాతావరణ శాఖ హెచ్చరికల నేపధ్యంలో నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది ఏలాంటి విపత్కర పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని మేయర్ తెలియజేశారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో కార్పొరేషన్ ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది అంతా యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మేయర్ స్పష్టం చేసారు, ప్రజలు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా అవసరమైతేనే బయటికి రావాలని తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా బాధితుల నుంచి సమాచారం తెలుసుకుని వెంటనే అధికారులు స్పందించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో స్థానికంగా సమస్యలు ఏర్పడితే 0861 2356777, 0861 2316777 నెంబర్లకు సమాచారం అందించి నగర పాలక సంస్థ నుంచి తగిన సహాయం పొందాలని మేయర్ సూచించారు. పాదచారులు, వాహన చోదకులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన ప్రాంతాలలో అధికారులు పర్యవేక్షించాలని మేయర్ ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు భారీ వృక్షాలు, హోర్డింగులు సమీపంలో నిలవడం, వాహనాలు పార్క్ చేయడం, విద్యుత్ స్థంబాలను చేతితో తాకడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని మేయర్ సూచించారు.

## మెట్లు, ర్యాంపులు తొలగించండి: కమిషనర్



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): నెల్లూరు నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వర్షపు నీరు ప్రధాన రోడ్లపై నిల్వ ఉండకుండా రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు కమిషనర్ సూర్యతేజ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాయి. స్థానిక కెవిఆర్ పెట్రోల్ స్టేషన్ నుంచి మెయిన్ రోడ్డులోని ట్రంక్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో వరద నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న దుకాణాల మెట్లు, ర్యాంపులు, ఇతర చిన్న చిన్న నిర్మాణాలను జేసిబి యంత్రాల సహాయంతో తొలగించారు. వర్షపు నీరు రోడ్లపై నిల్వవుండకుండా అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. డ్రైను కాలువల్లో వర్షపు నీటి ప్రవాహానికి అంతరాయాలు లేకుండా అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నామని, వాహన చోదకులకు ఇబ్బంది లేకుండా నిరంతరం అవసరమైన చర్యలు తీసుకుంతున్నామని కమిషనర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్, ఈ.ఈ రహంతు జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు...



నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): మంత్రి నారాయణ హామీనెల్లూరు జిల్లాల పనిచేస్తున్న జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు జిల్లా జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. సోమవారం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని మంత్రి నారాయణ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృత నిశ్చయముతో ఉన్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే స్థల సేకరణ పై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. పై కార్యక్రమంలో పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## వర్షాల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండండి

**అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి: మంత్రి నారాయణ**




నెల్లూరు, మనం న్యూస్, (కార్పోరేషన్): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా 15, 16 తేదీల్లో విస్తారంగా వర్షాలుంటాయని అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచించారు. నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయం నుండి ఆయన మాట్లాడుతూ తుపాను వల్ల ముప్పు వాటిల్లకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతోపాటు మున్సిపల్ వ్యవస్థ, కార్పొరేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి నారాయణ సూచించారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ లు ఏర్పాటు చేసి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. వర్షాలు కురవనున్న నేపథ్యంలో గండ్లు పడే కాలువలు, గట్లను గుర్తించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రధానంగా వర్షపు నీటి ప్రవాహానికి సంబంధించి సైడ్ కాలవల్లో సిల్ట్ తీసేందుకు ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే నివారణ చర్యలు చేపట్టేందుకు, ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుత విపత్తుల సమయంలో తాను అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చిన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు మంత్రి నారాయణ సూచించారు. అధికారులను అప్రమత్తం చేశారు.